తెలంగాణ మీడియా

మన యాసే.. మన బలం

తెలుగు దినపత్రిక | సంపుటి :02 | సంచిక : 137 | గురువారం 01 | మే 2025 | పేజీలు: 08 | వెల రూ.5

PUBLISHED FROM : KARIMNAGAR : CIRCULATED TO : ADILABAD, WARANGAL, NIZAMABAD, WARANGAL,HYDERABAD,KHAMAM, NALGONDA, MAHBUBNAGAR,MEDAK, RANGAREDDY

యంత్ర భూతముల
కోరలు తోమే
కార్మిక వీరుల
కన్నుల నిండా
కణకణ మండే
గలగల తొణకే
విలాపాగ్నులకు,
విషాదాశ్రులకు
ఖరీదు కట్టే
షరాబు లేడోయ్

-శ్రీశ్రీ

సమస్త కార్మిక లోకానికి
మేడే శుభాకాంక్షలు

జనాభా లెక్కలతోనే కులగణన

కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయం

సరిహద్దు ఉద్రిక్తతలతోపాటు పలు అంశాలపై చర్చ
వివరాలు వెల్లడించిన మంత్రి అశ్వినీ వైష్ణవ్
పలు రాష్ట్రాల్లో సర్వే అస్పష్టంగా ఉందని వ్యాఖ్య



న్యూఢిల్లీ, ఏప్రిల్30: దేశంలో కులగణనకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే జనాభా లెక్కలతో పాటు కులగణన చేపట్టాలని నిర్ణయించింది. జనాభా లెక్కల్లోనే కులగణను చేర్చుతామని కేంద్రం ప్రకటించింది. కులగణన పేరుతో కాంగ్రెస్ సర్వే చేయించిందని, ఆయా రాష్ట్రాలర్‌లో చేపడుతున్న సర్వేల్లో పారదర్శకత లేదని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. నేడు కేంద్ర కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలకు సంబంధించిన వివరాలను మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడిరచారు. రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీనిసూపర్ కేబినెట్‌గా వ్యవహరిస్తారు. బుధవారం జరిగిన భేటీలో కులగణనకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడిరచారు. కులగణన అంశం కేంద్రం పరిధిలోకి వస్తున్నప్పటికీ.. కొన్ని రాష్ట్రాలు మాత్రం సర్వేల పేరుతో వాటిని నిర్వహించాయన్నారు. ముఖ్యంగా విపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో రాజకీయ

కులగణన సర్వే చారిత్రక నిర్ణయం

* కాంగ్రెస్ ఏనాడూ నిర్వహించలేక పోయింది
* మోడీ సాహసోపేత నిర్ణయం తీసుకున్నారు
* కేంద్రమంత్రి బండి సంజయ్

2

కులగణనపై తెలంగాణ మాట చెల్లింది

* కేంద్ర నిర్ణయంతో రాహుల్ విజన్ సాకారం
* కేంద్రానికి సీఎం రేవంత్ కృతజ్ఞతలు

హైదరాబాద్,ఏప్రిల్30: కుల గణన చేపట్టాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర క్యాబినెట్‌కు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. కేంద్రం నిర్ణయంతో రాహుల్ గాంధీ విజన్ సాకారం కాబోతోందని పేర్కొన్నారు. రాహుల్ విపక్షంలో ఉండి కూడా కేంద్ర విధానాన్ని ప్రభావితం చేశారు. దేశంలో కులగణన చేపట్టిన తొలి రాష్ట్రం తెలంగాణే. రాహుల్ విజన్‌తో రాష్ట్రంలో కులగణన చేపట్టాం. కులగణన కోసం కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా పోరాడిరది. రాష్ట్ర కాంగ్రెస్ నేతలు దిల్లీలోనూ ఆందోళన చేశారు. తెలంగాణ చేసింది.. దేశం అనుసరిస్తోందని మరోసారి రుజువైందని అన్నారు. కులగణనపై కేంద్రం తీసుకున్న నిర్ణయం పై తాజాగా స్పందించారు. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా కులగలను చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారని, భారత్ జోడో యాత్రలో చెప్పిన మాట ప్రకారం కులగణన చేసిన మొదటి రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం అసెంబ్లీ తీర్మానం చేశామని, ప్రతిపక్షంలో ఉన్న రాహుల్ గాంధీ విజన్ అమలులోకి వచ్చిందని ఈ సందర్భంగా తెలిపారు. తెలంగాణ నిర్ణయాన్ని దేశం అమలు చేస్తున్నందుకు గర్వంగా ఉందని, కులగణన చేయాలని కేంద్ర నిర్ణయించడానికి స్వాగతిస్తున్నామని ఆయన అన్నారు. ఈ విషయమై మిగతా 2వ పేజీలో..

కులగణనకు తెలంగాణ రోల్ మోడల్

తమ డిమాండ్‌కు కేంద్రం తొలగ్గింది
విపక్ష నేత రాహుల్ వ్యాఖ్యలు

2

సీఎస్‌గా రామకృష్ణారావు బాధ్యతలు స్వీకరణ

2

పదిలో బాలికలే టాప్

తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల
92.78 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత
ఫలితాల్లో 94.26%తో బాలికల పైచేయి
మహబూబాబాద్ ఫస్ట్.. వికారాబాద్ లాస్ట్
ఫలితాలు విడుదల చేసిన సీఎం రేవంత్

3

తెలంగాణ ఇస్తే పదేళ్లు దోపిడీ చేశావ్

* మళ్లీ మమ్మల్నే విలన్ అంటావా?
* ఏం చేస్తున్నామో.. చేస్తలేమో సభకు వస్తే కదా తెలిసేది
* కేసీఆర్ విమర్శలను తిప్పికొట్టిన సీఎం రేవంత్

హైదరాబాద్,ఏప్రిల్30 : బీఆర్ఎస్ రజతోత్సవ సభకు తాము సంపూర్ణంగా సహకరించినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గతంలో బిఆర్ఎస్ ఇలా ఎప్పుడూ చేయలేదన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన బసవేశ్వర 892 జయంతి వేడుకల్లో పాల్గొని ప్రసంగించారు. పదో తరగతి పరీక్ష ఫలితాలను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇటీవల భారాస రజతోత్సవ వేడుకల్లో

మాజీ సీఎం కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసిన విమర్శలపై సీఎం దీటుగా స్పందించారు. ప్రతిపక్ష హోదా ఇచ్చిన ప్రజల వద్దకు ఎందుకు వెళ్లట్లేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వ పథకాలు నిలిపివేసినట్లు కేసీఆర్ చెబుతున్నారు. రైతుబంధు, రైతు రుణమాఫీ, ప్రజాపాలన ఆగిందా? అని ప్రశ్నించారు. తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్ విలన్ అయిందా? అని మండిపడ్డారు. విప్లవకారుడు అంటే తుపాకీ పట్టుకోవాల్సిన అవసరం లేదని, విప్లవాత్మక మార్పు తెచ్చే ఎవరైనా విప్లవకారుడని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ పై బసవేశ్వరుడు ప్రభావం ఎక్కువని సీఎం అన్నారు. ప్రభుత్వ తప్పిదాలు సరిదిద్దేలా ప్రతిపక్ష వ్యవస్థ ఏర్పాటు చేసుకున్నామని అలాగే, ప్రజల అభివృద్ధి జీవన ప్రమాణాలు పెంచేలా రాజ్యాంగం ఏర్పాటు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. శాసన సభలో సభ నాయకుడిగా నేను, మంత్రులం అంతా పాల్గొన్నామని తెలిపారు. అయితే, నిన్న గాక మొన్న ఒకాయన వరంగల్ లో సభ పెట్టిండని, అయితే మాకేం అభ్యంతరం లేదన్నారు. ఇక సభకు ఎన్ని వందల బస్సులు అడిగితే అన్ని ఇవ్వండి అని మిగతా 2వ పేజీలో..

ఇస్కాన్ నేత చిన్మయ్ కృష్ణదాస్‌కు బెయిల్

3

బంకర్‌లో దాక్కున్న ఉగ్రవాది హఫీద్ సయీద్

3

తెలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ సీట్ల పెంపు

* విభజన చట్టం ప్రకారం పెంచాలన్న పిటిషనర్
* విచారణ చేసి తీర్పు రిజర్వ్ చేసిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ, ఏప్రిల్30:తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్య పెంపు విషయంలో సుప్రీంకోర్టులో కీలక విచారణ జరిగింది. ఈ విషయంపై దాఖలైన పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టి, తీర్పును రిజర్వు చేసింది. ఈ కేసు రాజకీయ, రాజ్యాంగ దృష్ట్యా రెండు రాష్ట్రాలకు అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశంగా నిలిచింది. ంధ్రప్రదేశ్ రీ ఆర్గనైజేషన్ యాక్ట్, 2014లోని సెక్షన్ 26 ప్రకారం, ఏపీ, తెలంగాణలో అసెంబ్లీ సీట్ల సంఖ్యను పెంచాలని చట్టం సూచిస్తుంది. ఈ నిబంధన అమలు చేయాలని కోరుతూ డాక్టర్ కె. పురుషోత్తమ్ రెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ చట్టం ప్రకారం, రెండు రాష్ట్రాల్లో జనాభా పెరుగుదల, రాజకీయ ప్రాతినిధ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గాల సంఖ్యను సమీక్షించి పెంచాల్సి ఉంటుంది. అయితే, గత మిగతా 2వ పేజీలో..

జాతీయ భద్రతా సలహా బోర్డు ఏర్పాటు

* అలోక్ జోషి చైర్మన్‌గా నియామకం

న్యూఢిల్లీ, ఏప్రిల్30: కేంద్ర ప్రభుత్వం జాతీయ భద్రతా సలహా బోర్డును ఏర్పాటు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ బోర్డు దేశ భద్రతా వ్యవహారాలపై సలహాలు, సిఫార్సులు అందించే ఉన్నత స్థాయి సంస్థగా పనిచేయనుంది. ఈ బోర్డుకు మాజీ రా చీఫ్ అలోక్ జోషిని చైర్మన్‌గా నియమించారు. జాతీయ భద్రతా విషయాల్లో అనుభవం ఉన్న అలోక్ జోషి నాయకత్వంలో ఈ బోర్డు దేశ భద్రతా వ్యూహాలను మరింత బలోపేతం చేయనుంది. ఈ బోర్డులో మొత్తం ఏడుగురు సభ్యులు ఉంటారు, వీరంతా తమ రంగాల్లో అనుభవజ్ఞులైన రిటైర్డ్ అధికారులు. సైనిక సేవల నుంచి రిటైరైన మాజీ వెస్టర్న్ ఎయిర్ కమాండర్ ఎయిర్ మార్షల్ పీఎం సిన్హా, మాజీ సదరన్ ఆర్మీ కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ ఏకే సింగ్, రియర్ అడ్మిరల్ మాంటీ ఖన్నా ఈ బోర్డులో సభ్యులుగా నియమితులయ్యారు. వీరి సైనిక నైపుణ్యం, వ్యూహాత్మక దృష్టి బోర్డు నిర్ణయాలకు బలాన్ని చేకూర్చనుంది.



అలాగే, ఇండియన్ పోలీస్ సర్వీస్ నుంచి రిటైరైన రాజీవ్ రంజన్ వర్మ, మన్మోహన్ సింగ్ కూడా బోర్డు సభ్యులుగా ఎంపికయ్యారు. వీరు దేశీయ భద్రత, లా అండ్ ఆర్డర్ విషయాల్లో తమ అనుభవాన్ని అందించనున్నారు. ఇండియన్ ఫారిన్ సర్వీస్ నుంచి రిటైరైన బీ వెంకటేష్ మిగతా 2వ పేజీలో..

మూడు రాష్ట్రాల్లో ప్రధాని రెండ్రోజుల పర్యటన

3